తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 66 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ మంగళవారం 8-10-2024 వెల: 5/రూ -



## సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్న ధరలు

**ఠారెత్తిస్తున్న టమోటా.. కిలో రూ.100కి పైనే**

**కంటతడి పెట్టిస్తున్న ఉల్లి.. కిలో రూ.70%-80**

**కూరగాయలు ఏవైనా సరే కిలో రూ.80 పైమాటే.. వెల్లుల్లి రూ.440..**

**కొత్తిమీర కట్ట రూ.60.. వంటనూనెలు లీటరుకు రూ.15-30 పెరిగిన ధరలు**

**హడలెత్తిస్తున్న బియ్యం రేట్లు.. ధరలు అదుపు చేయడంలో సర్కారు చోద్యం**

రాష్ట్రంలో రోజురోజుకూ నింగినంటుతున్న నిత్యావసరాలు, కూరగాయల ధరలను చూసి సామాన్యుడు బెంబేలెత్తిపోతున్నాడు. మేలో ఉన్న ధరలతో పోలిస్తే కనీసం 30%-%100 శాతం మేర ధరలు పెరిగాయి. ఎంతలా అంటే.. రాష్ట్రంలో ధరలు జాతీయ సగటును మించిపోయాయి. కారణం.. 'కూటమి' పార్టీల్లాగే వ్యాపారులందరూ ఒక్కటయ్యారు. వరదలు, వర్షాల సాకుతో కూరగాయల వ్యాపారులు.. సుంకాలు పెరిగాయంటూ నిత్యావసరాల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అడ్డగోలుగా ధరలు పెంచేశారు.

2లో

# నదిలో మురికిని పూర్తిగా ప్రక్షాళన చేసి అద్భుతంగా మారుస్తాం: సీఎం

**గోదావరి, సరస్వతి, కృష్ణా.. అన్నట్టుగా మూసీ పేరునూ పిల్లలకు పెట్టుకుంటారు**

**ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఆగదు**

**నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న సీఎం**

**నాటి ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేస్తే తాము ఉద్యోగాలిస్తున్నామని వ్యాఖ్య**

**తొమ్మిదవ తేదీన టీచర్ నియామక పత్రాలు అందిస్తామని వెల్లడి**

హైదరాబాద్: ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ పథకం ఆగదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పరీవాహకం పరిధిలో ఉన్న పది వేల కుటుంబాలకు మురికి జీవితం కాకుండా మంచి జీవితం అందించటం కూడా ఈ ప్రాజెక్టులో భాగమని పేర్కొన్నారు. "మన ఇళ్లలో ఆడబిడ్డలకు గోదావరి, సరస్వతి, నర్మద, కృష్ణా.. ఇలా నదుల పేర్లు పెట్టుకుంటాం. మరి మూసీ కూడా నది పేరే కదా. ఆ పేరు ఎందుకు పెట్టుకోవటం లేదు. మూసీ అనగానే మురికి కూపమన్న భావన రావడమే దీనికి కారణం. అందుకే ఆ మురికిని ప్రక్షాళన చేసి.. నదిని అద్భుతంగా మార్చుతాం. పిల్లలకు మూసీ అన్న పేరు పెట్టుకునేలా చేస్తాం" అని రేవంత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో గతంలోనే నోటిఫికేషన్లు జారీ అయిన ఉద్యోగాలకు సంబంధించి ఎంపికైన 1,635 మందికి





## మూసీ లెక్కలకే ఢిల్లీకి!

**పాలన గాలికొదిలి సీటు కోసం ఢిల్లీ టూర్లు**

**ఢిల్లీ పర్యటనలతో రాష్ట్రానికి తెచ్చిందెంత?**

**తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టొద్దు**

**ఫోర్ బ్రదర్స్ కోసమే ఫోర్త్‌సిటీ**

**హైడ్రా హైరానాతో రియల్ ఎస్టేట్ కుదేలు**

**తెలంగాణను ఏంజేద్దామనుకుంటున్నవ్?**

**సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై కేటీఆర్ ఫైర్**

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టు మూటల లెకలు చెప్పేందుకే ముఖ్యమంత్రి హస్తిన పర్యటనలు చేస్తున్నారని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పేదల గూడు చెదరగొట్టేందుకు ఢిల్లీలోని తన బాస్‌లతో మంతనాలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలతో ప్రజలకు ఏం ప్రయోజనం

2లో



## ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం

**దాడి చేసిన హమాస్, హెజ్బొల్లా, హౌతీ**

**టెల్ అవివ్, హైఫా నగరాలపై దాడి**

**దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు**

**ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధానికి ఏడాది**

## ఏ కష్టమొచ్చినా మేమున్నాం

**మాల్దీవులకు భరోసా ఇచ్చిన ప్రధాని మోదీ**

**ఆ దేశాధ్యక్షుడితో కలిసి మాల్దీవుల్లో రూపే కార్డు సేవల ప్రారంభం**

**రూ. 3,360 కోట్ల ఆర్థికసాయం**



2లో



## బాబూ.. విశాఖ డ్రగ్స్ కేసు ఏమైంది?: ఎమ్మెల్సీ బొత్స

విశాఖపట్నం: చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో విభజన హామీల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత? సత్యనారాయణ. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా చూడాలని చంద్రబాబుకు సూచించారు. ఇదే సమయంలో కూటమి సర్కార్ పాలనలో ఇసుక కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ బొత్స సోమవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..

2లో

## మానవ హక్కుల్ని కాలరాశారు: అమిత్‌షా

**ఉల్లంఘనల్లో నక్సల్స్ టాప్.. రెండేళ్లలో నక్సల్స్‌ను రూపుమాపుతాం**

**తెలంగాణ, ఏపీ, మహారాష్ట్రల పనితీరు అద్భుతం**


**వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సుల్లో అమిత్ షా వ్యాఖ్య**

2లో



# తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (టిడిఎఫ్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**శంకర్‌పల్లి: అక్టోబర్ 07: (డైలీ రిపోర్ట్):** తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (టిడిఎఫ్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు శంకర్‌పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామ శివారులో వనిత చేయూత మహిళ విభాగం సౌజన్యంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి స్పోక్స్ పర్సన్ భవాని రెడ్డి హాజరై బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. మోకిలలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరై బతుకమ్మ, దాండియా కార్యక్రమంలో నృత్యాలు చేశారు. బెస్ట్ ట్రెడిషనల్ బతుకమ్మ చేసిన మహిళకు మొదటి బహుమతి, మోస్ట్ క్రియేటివ్ బతుకమ్మ చేసిన మహిళకు రెండవ బహుమతి, బతుకమ్మ బుట్ట బొమ్మగా రెడీ అయిన మహిళకు మూడవ బహుమతిగా టిడిఎఫ్ ప్రకటించి వారికి మొక్కలను ప్రధానం చేశారు. అనంతరం టిడిఎఫ్ ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలలో బతుకమ్మ పండుగను నిర్వహించడం తెలంగాణకు గర్వ కారణమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగ విశ్వవ్యాపితం అయిందన్నారు. 9 రోజుల పాటు బతుకమ్మకు ప్రతి రోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. సుభిషి చైర్మన్ సతీమణి వాణి తిమ్మయ్య గారి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని ఆమె తెలియజేశారు. నిజామాబాద్ జానపద బృందం వారిచే ఆలపించిన పాటలు అందరినీ ఉత్సాహపరిచాయి. బతుకమ్మ కార్యక్రమానికి శారద శారీస్, సుభిషి, విజేత సూపర్ మార్కెట్, నిఖిల కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలప్మెంట్, ప్రాజన క్రియేషన్స్, రుచికరం, క్రిస్టల్ స్టింగ్స్ వాటర్ వంటి వారు స్పాన్సర్ చేశారు. బతుకమ్మ సంబరాలకు స్పాన్సర్ చేసిన వారిని వాణి వేణుగోపాల్ రెడ్డి అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వాణి తిమ్మయ్య గారి కృతజ్ఞతలు తెలిపారు.



## రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి: అక్టోబర్ 07: (డైలీ రిపోర్ట్): రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ నూతన చైర్మన్ గా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఇటీవల నియమితులయ్యారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూల బోకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి ప్రజల మన్ననలు పొందుతూ వాళ్లకు సహాయ పడుకుంటూ ప్రభుత్వం పరంగా ఏ సహాయమైనా చేయడానికి తాను కృషి చేస్తానని తెలిపారు.ఆయనను కలిసిన వారిలో మండల సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాశెట్టి మోహన్, గోవర్ధన్ రెడ్డి, రవీందర్ ఉన్నారు.

## హైదరాబాద్ నగరంలో అతి పెద్ద దుర్గా మాత విగ్రహం




**కోటి/ హైదరాబాద్, అక్టోబర్ 07:** శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా.. ఖైరతాబాద్ గణేష్ విగ్రహం మాదిరిగా రాష్ట్రంలోనే అతి పెద్ద దుర్గా మాత విగ్రహాన్ని హైదరాబాద్ లో నెలకొల్పారు. కోఠీ లోని సాయిబాబా ఆలయం సమీపంలో ఉన్న విక్టరీ ప్లే గ్రౌండ్ లో ఏకంగా 65 అడుగుల ఏకో ఫ్రెండ్లి దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారు సింహం వాహనంపై ఆదిపరాశక్తి ,నాగమ్మ..దుర్గమ్మ అవతారంలో దర్శనమిస్తున్నారు. ఖైరతాబాద్ గణపతి లాగే దుర్గామాత విగ్రహాన్ని కూడా ఉన్నచోటే తయారు చేయించారు. ఈ దుర్గా దేవి మండపాన్ని సందర్శించి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి పర్కిబండ నారాయణ గౌడ్ మరియు బీఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు .

# అధిక ధరలను వసూలు చేసిన మోర్ సూపర్ మార్కెట్ పై కేసు నమోదు

## లీగల్ మెట్రోలజీ అధికారి అనిల్














**సంగారెడ్డి అర్బన్, అక్టోబర్ 07:** సూపర్ మార్కెట్లు, మార్ట్ లలో పండుగ ఆఫర్లు, పెద్ద మొత్తంలో రాయితీలు, పండుగ గిఫ్టులు వస్తాయన్న ఆశతో ఎక్కువమంది పట్టణ ప్రజలు మార్టు లలో కొనడానికి సుముఖత వ్యక్తం చేస్తారు. వినియోగదారుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని మార్టు యాజమాన్యాలు వస్తువుల, చిరుధాన్యాల, కూరగాయల రేట్లు ఏ రోజుకు ఆ రోజు మారుతుండడంతో మారిన రేట్లను అనుగుణంగా ప్రజలకు అందించకుండా రేట్లు పెరిగినప్పుడు వెంటనే మార్చి, వస్తువుల రేట్లు తగ్గినప్పుడు మాత్రం ఒకటి రెండు రోజుల వరకు పాత రేటునే కొనసాగించి ప్రజలను దోచుకోవడం సర్వసాధారణం, తక్కువ ధరకు వస్తువులు దొరుకుతాయన్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మోర్ సూపర్ మార్కెట్లో ఎమ్మార్పీ రేటు కన్నా అధిక ధరల్లో బిల్లు వసూలు చేయడం కలకలం రేపింది. మోర్ సూపర్ మార్కెట్లో ఆదివారం సెలవు దినం సందర్భంగా ఎక్కువ మంది వినియోగదారులు మోర్ సూపర్ మార్కెట్కు రావడంతో మార్కెట్ యజమానులు తెల్ల కాగితం పైన ముద్రించిన రేట్లను వస్తువుల వద్ద అధిక ధరల రేట్లను అతికించి సొమ్ము చేసుకోవడం తేటతెల్లమైంది. పియర్ గ్రీన్ పండ్లు 1కేజీ ఆఫర్ రేటు 379 అని ముద్రించి, 399 బిల్లు వేయడంతో సదరు వినియోగదారుడు మార్కెట్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వినియోగదారుడు లీగల్ మెట్రాలజీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో మోర్ మార్కెట్ అధిక ధరల మాయ జాలం మరోసారి బయటపడింది. మోర్ మార్కెట్ అధిక ధరల వసూలు విషయమై లీగల్ మెట్రాలజీ అధికారులు సోమవారం ఉదయం తనిఖీ చేయగా అధికారులు వచ్చేసరికి ఆదివారం రోజు ఉన్న రేట్ల స్టిక్కర్లను తీసివేసి మోర్ సూపర్ మార్కెట్ లో ఉన్న అన్ని వస్తువుల రేట్ల స్టిక్కర్లను మొత్తం మార్చేసి నూతనంగా రేట్ల స్టిక్కర్లను అతికించారు. ఫిర్యాదు చేసిన వినియోగదారుడికి రెండు కేజీల పియర్ గ్రీన్ పండ్లు తీసుకొనగా ఒక కేజీ కి 20 రూపాయల చొప్పున అధిక ధర కు విక్రయించినట్లు తేటతెల్లమయింది. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ వ్యాపారులు అధిక ధరలకు వస్తువులు అమ్మితే.. అడ్రస్ ముద్రణలేని వస్తువులు అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఎమ్మెల్యే ముత్తుముల ను కలిసిన ఉయ్యాలవాడ సర్పంచ్ భాస్కర్

**గిద్దలూరు అక్టోబర్ 07( డైలీ రిపోర్ట్):** గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఉయ్యాలవాడ సర్పంచ్ జంపరపు భాస్కర్ ఉయ్యాలవాడ కలిశారు .పంచాయతీ లోని పలు అంశాలపై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తో చర్చించామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని పూలమాల శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల టీడీపీ నాయకులు ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్మునూరి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ లేకుండా టీచర్ పోస్టులను భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే

### రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ ఈ నెల 9న రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు.

### ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ మాదిగ.



శంకర్ పల్లి అక్టోబర్ 07:(డైలీ రిపోర్ట్):సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. సోమవారం పత్రిక సమావేశంలో కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ " మాదిగల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమని అన్నారు. మాల నాయకుల బ్లాక్ మెయిల్ కు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టులన్నీ మాలలకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని అన్నారు. దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు. రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి కలెక్టర్ కార్యాలయాల వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలులో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో నిరుద్యోగులు, విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## గృహ ప్రవేశానికి హాజరైన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం




శంకర్‌పల్లి అక్టోబర్ 07:(డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఎనిమిదవ వార్డు ఫతేపూర్ లో బిజెపి నాయకుడు శంకర్ గృహప్రవేశానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఇంటి యజమాని శంకర్, మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, జంగయ్య పాల్గొన్నారు.

## బూసాన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో
# కల్కి 2898 ఏడీ

ప్రభాస్ హీరోగా నటించిన మైథలాజికల్ అండ్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ'కి అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది అక్టోబరు 2 నుంచి అక్టోబరు 11 వరకు దక్షిణ కొరియాలో 29వ బూసాన్ ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బీఐఎఫ్ఎఫ్) జరగనుంది. ఈ చిత్రోత్సవాల్లో ప్రదర్శితం కానున్న 279 చిత్రాల్లో 'కల్కి 2898 ఏడీ'కి చోటు లభించింది. అక్టోబరు 8, 9 తేదీల్లో ఈ చిత్రం 'బీఐఎఫ్ఎఫ్'లో ప్రదర్శితం కానుంది. ఈ విషయాన్ని 'కల్కి 2898ఏడీ' నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ 'ఎక్స్' మాధ్యమంలో ధ్రువీకరించింది. ప్రభాస్ హీరోగా అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పదుకోన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ పతాకంపై సి. అశ్వనీదత్ నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది జూన్ 27న విడుదలై, సూపర్‌హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'కల్కి 2' రానుంది.





# దేవర సినిమాను వీక్షించిన రాజమౌళి

అరవింద సమేత తరవాత దాదాపు ఆరేళ్లకు ఎన్టీఆర్ నటించిన దేవర సోలో మూవీ కావడంతో ఆయన అభిమానులు ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. ఈనేపథ్యంలో సినిమాహాళ్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఇదిలాఉండగా, తాజాగా ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు రాజమౌళి వీక్షించారు. కుటుంబసభ్యులతో కలిసి బాలానగర్‌లోని మైత్రీ విమల్ థియేటర్‌కు వచ్చిన ఆయన.. అక్కడి సినీప్రియులకు అభివాదం చేశారు. అనంతరం వారితో కలిసి సినిమా చూశారు. దీనికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి శ్రీరాములు థియేటర్‌లో సినిమా చూశారు. మరోవైపు, చెన్నైలోని ఓ థియేటర్‌లో ఫ్యాన్స్‌తో కలిసి చిత్ర సంగీత దర్శకుడు అనిరుధ్ సినిమా చూశారు. చిత్రంలోని ఫియర్ సాంగ్‌ను ఆలపించి.. ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. ఎన్టీఆర్ – కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'దేవర' యాక్షన్ థ్రిల్లర్ మూవీగా ఇది రూపుదిద్దుకుంది. దేవర, వర అనే పాత్రల్లో ఎన్టీఆర్ నటించారు. శ్రీదేవి కుమార్తె జాన్వీకపూర్ ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్ర పోషించారు. అనిరుధ్ స్వరాలు అందించారు. ఎన్టీఆర్ యాక్టింగ్‌కు సినీప్రియులు ఫిదా అవుతున్నారు. అనిరుధ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉన్నాయని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.

## ఇందు రెబెకా
# వర్గీస్‌గా సాయిపల్లవి

శివకార్తికేయన్ హీరోగా నటిస్తున్న తాజా తమిళ చిత్రం 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకుడు. సాయిపల్లవి కథానాయికగా నటిస్తున్నది. శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ అధ్యాయం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేజర్ వరదరాజన్ పాత్రను శివకార్తికేయన్ పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఇందు రెబెకా వర్గీస్‌గా సాయిపల్లవిని పరిచయం చేస్తూ ఇంట్రో వీడియోను విడుదల చేశారు. రిపబ్లిక్ డే పరేడ్‌తో మొదలైన ఈ ఇంట్రో వీడియో ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇందులో సాయిపల్లవి తనదైన నటనతో కట్టిపడేసింది. సాయిపల్లవి, శివకార్తికేయన్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. దేశభక్తి, సాహసం ప్రధానంగా ఈ సినిమా స్ఫూర్తివంతంగా సాగుతుందని, దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రేష్ట్ మూవీస్ పతాకంపై సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయబోతున్నారు.



# రెండు దశాబ్దాల తర్వాత...

రెండు దశాబ్దాల తర్వాత హీరోలు విక్రమ్, సూర్య కలిసి నటించే అవకాశం కనిపిస్తోంది. తమిళ రచయిత ఎస్‌యు వెంకటేశన్ రాసిన 'వీరయుగ నాయగన్ వేళ్‌పారీ' నవల హక్కులు ప్రముఖ దర్శకుడు శంకర్ వద్ద ఉన్నాయి. ఈ నవల ఆధారంగా ఓ సినిమాను తెరకెక్కించాలనుకుంటున్నారట శంకర్. ఈ సినిమాను ఆయన రెండు భాగాలుగా తీయనున్నారని, ఇందులో విక్రమ్%–%సూర్య హీరోలుగా నటించనున్నారని కోలీవుడ్ టాక్. 2003లో వచ్చిన 'పితాగమన్' (తెలుగులో 'శివపుత్రుడు') చిత్రం తర్వాత సూర్య, విక్రమ్ కలిసి నటించలేదు. మరి... 21ఏళ్ల తర్వాత శంకర్ సినిమా కోసం వీరిద్దరూ కలిసి మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకుంటారా? లెట్స్ వెయిట్ అండ్ సీ. మరోవైపు దర్శకుడు శంకర్ ప్రస్తుతం రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్'ను రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. అలాగే ఆయన దర్శకత్వంలో కమల్‌హాసన్ హీరోగా నటించిన 'ఇండియన్ 3' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాల తర్వాతనే 'వీరయుగ నాయగన్ వేళ్‌పారీ' నవలను సినిమాగా తీసే పనులపై శంకర్ పూర్తి స్థాయి దృష్టి పెట్టాలనుకుంటున్నారని కోలీవుడ్ భోగట్టా.





Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707